క్లుప్తంగా

రేపు ఉచిత వైద్య శిబిరం

రాజంపేట టౌన్: పట్టణంలోని డాక్టర్ వీరయ్య హాస్పిటల్ ఎదురుగా ఉన్న సత్యం హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. అవోపా ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో చెవి, ముక్కు, గొంతు వ్యాధి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జీ.శ్రీనివాసులు వైద్య సేవలు అందిస్తారని అవోపా ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 98661 07409, 99490 98134 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

మారమ్మతల్లికి పూజలు

చిట్వేలి: బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ మారమ్మతల్లి ఆలయంలో శుక్రవారం దివంగత రంగారెడ్డి కుమారులు చొడవరం వెంకటనరసారెడ్డి, చొడవరం సురేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో మండలాభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమిళనాడు వాస్తవ్యులు అమ్మవారికి అలంకరణ వస్తువులను వితరణగా అందించారు. నిర్వాహకులు భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చకులు సతీష్ శర్మ, మణికంఠ శర్మ, అరవింద్ శర్మ పాల్గొన్నారు.

ముగిసిన గంగమ్మ జాతర

గాలివీడు: మండల కేంద్రంలోని పవిత్ర కుశావతీ నదీ తీరాన వెలసిన శ్రీఆసర్ల గంగమ్మ జాతర ఘనంగా ముగిసింది. శుక్రవారం వేకువజామున చాందినీ బండ్లతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. మహిళలు బోనాలతో ఆలయానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో పెద్దగొడుగు, కోలాటం, ఆర్కెస్ట్రా, చెక్కభజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాయంకాలం యశోధుని కథతో జాతర ముగిసింది. అమ్మవారిని పలువురు ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు. లక్కిరెడ్డిపల్లి సీఐ వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సత్కరించారు.

పరిశ్రమలను తెరిపించాలి

రాయచోటి అర్బన్ : అన్నమయ్య జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తెరిపించడంతో పాటు నూతన పరిశ్రమలను నెలకొల్పి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆ సంఘం జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నేత బత్తల వెంకట రమణ, సీనియర్ నేత వెంకటేశు, నేతలు కేశవరావు, కృష్ణయ్య, శేషయ్య, మనోహర్‌తో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల కార్మికులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ. లక్ష విరాళం

రాజంపేట: మండలంలోని సిద్దులపల్లె గ్రామం రాచపల్లె రామాలయం నిర్మాణంకు తాళ్లపాక వాసి అర్జునరాజు రూ.1లక్ష అందచేసిన విరాళంను శుక్రవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీసీ యోగీశ్వరరెడ్డి గ్రామపెద్దలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజుశేఖర్‌రాజు, నూక మధుసూదనరెడ్డి, పెద్దశేషంరాజు, సర్పంచి గౌరీశంకర్, ఉపసర్పంచి సుమన్‌రాజు, బలరామరాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నందలూరులో ర్యాలీ

నందలూరు (రాజంపేట): నందలూరులో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ నుంచి ర్యాలీని వైద్యుడు చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటనారాయణ, సూపర్‌వైజర్ హిమశంకరి, ఆరోగ్య కార్యకర్తలు లక్షుమయ్య, సుబ్బయ్య, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం జగనన్న సంక్షేమ పథకాలు

రాజంపేట రూరల్: దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కొనియాడారు. స్థానిక మేడా నిలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మేడా విలేకర్ల సమావేశం నిర్వహించి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌సీ రూరల్ మండల ఇంచార్జీ వెలగచెర్ల గంగిరెడ్డి, కౌన్సిలర్ కూండ్ల రమణారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ పిండిబోయిన రాముయాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొల్లినేని రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో జెడ్పీ చైర్మన్



రాయచోటి టౌన్ : రాజంపేట నియోజకవర్గ పరిధిలోని వీరబల్లె మండలం ఓదివీడు గ్రామంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉమ్మడి వైఎస్సార్ జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల నాయకులు, మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి, వీరబల్లె మండల ఎంపీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, సానిపాయి సర్పంచ్ ఎస్. ఆంజనేయులు, మండల నాయకులు పాల్గొని విందు ఆరగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఓదివీడు వైఎస్సార్ సీపీ నాయకులు మహబూబ్‌బాష, పీవీ శివ, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



రాయచోటిలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రైల్వేకోడూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రాజంపేటలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

రాయచోటి : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని 30, 31వ వార్డులలో నాయబ్‌సాబ్‌వీధి, బిరాన్‌సాబ్ వీధులలో మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ వార్డులలోని వీధులలో స్థానిక ప్రజాప్రతినిధులు, గృహసారథులు, వాలంటీర్లతో కలిసి ప్రతి గడపకు శ్రీకాంత్‌రెడ్డి వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ప్రజా మద్దతు కోసం ఐదు ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టారు. ప్రజా మద్దతు పుస్తకంలో ఆయన స్వయంగా నమోదు చేశారు. టీడీపీ సర్కార్‌కు, వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ఆ కుటుంబసభ్యులకు వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని చదివి వినిపించారు. తర్వాత కరపత్రాన్ని వారికి అందజేశారు. ప్రజా మద్దతు పుస్తకంలో ప్రజా సర్వేకు సంబంధించి ఐదు ప్రశ్నలు ఉన్న స్లిప్పుపై కుటుంబ పెద్ద పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేశారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారి ఇంటి తలుపునకు సీఎం వైఎస్ జగన్ ఫోటోతో కూడిన స్టిక్కర్ అతికించేందుకు అనుమతిని కోరి, వారి ఇంటి తలుపునకు స్టిక్కర్‌ను, అదే రీతిలో మొబైల్‌ఫోన్‌కు స్టిక్కర్‌ను శ్రీకాంత్‌రెడ్డి అతికించి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇంటా ప్రజా మద్దతు కోసం శ్రీకాంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు సానుకూల సమాధానాలు లభించడం విశేషం. ప్రతి ఇంటా వైఎస్ జగన్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపి 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చారు.

– మా నమ్మకం నువ్వే జగన్ నినాదం ప్రజల్లో నుంచి పుట్టిందని విలేకరుల సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సీఎం జగన్ సహకారంతో చేసుకున్నామన్నారు. పట్టణంలో భూగర్భ డ్రైనేజీ, అదనపు నీటిపథకాల నిర్మాణాలు, పట్టణ సుందరీకరణ పనులు, వంద పడకల ఆసుపత్రి, పూర్తయిన 4 అర్బన్ హెల్త్ కేంద్రాలు, రైతు బజార్, ఆర్టీసీ బస్టాండు విస్తరణ, రహదారుల విస్తరణ తదితర అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. అర్హత ఉన్న వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తోందన్నారు.

– ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, షబ్బీర్, ఆసీఫ్‌ఆలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, గౌస్‌ఖాన్, సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, పల్లా రమేష సుగవాసి శ్యామ్, అన్నా సలీం, జిన్నా షరీఫ్, కసిరెడ్డి వెంకటనరసింహారెడ్డి, జానం రవీంద్రయాదవ్, జయన్ననాయక్, భాస్కర్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, అల్తాఫ్, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, రియాజుర్‌రెహమాన్, కొత్తిమీర ప్రసాద్, ఆర్ట్స్ శంకర్, కోఆప్షన్ సభ్యులు అయ్యవారురెడ్డి, ఖాదర్‌వలీ, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, జావీద్, అమీర్, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

మేలు చేశాం కాబట్టే చెప్పగలుగుతున్నాం..
– ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

రాజంపేట టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు నవరత్నాల పథకాల ద్వారా ఎనలేని మేలు చేస్తున్నారు కాబట్టే ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేసిన మేలు గురించి చెప్పగలుగుతున్నామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మానగర్, నారపురెడ్డిపల్లె ప్రాంతాల్లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ఇంటింటికి వెళ్లి సీఎం ప్రవేశ పెట్టిన పథకాలు, తద్వారా ప్రజలకు చేకూరుతున్న మేలు గురించి ఎంతో ఓపికగా వివరించారు. అనంతరం మేడా, ఆకేపాటి విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్.జగన్ అమలుచేసిన వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థ ఇప్పుడు దేశానికే ఆదర్శంగా మారిందని తెలిపారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఏ సీఎం కూడా ప్రజలకు ఇలాంటి మెరుగైన సేవలు అందించలేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కళావతి, వైఎస్సార్ నాయకులు చప్పిడి రఘురామిరెడ్డి, కూండ్ల వెంకటరమణారెడ్డి, రాముయాదవ్, అబ్దుల్‌మునాఫ్, నాసిర్, దాసరి పెంచలయ్య, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, మలిశెట్టి శ్రీనివాసులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రతి ఇంటికి వివరిస్తాం
– ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకువెళ్తామని ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను శుక్రవారం పట్టణంలోని రాజ్‌ఫంక్షన్‌హాల్‌లో ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని తిమ్మిశెట్టిపల్లె, వీవీకండ్రిగ పంచాయతీలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో వారు ఎంత అభివృద్ధి చేశారో, ఈ నాలుగు సంవత్సరాల్లో మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తాం అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో కోడూరు నియోజకవర్గంకు రూ.1200 కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి , సీఎం జగన్ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు తెలియజేస్తామన్నారు. అనంతరం ప్రతి ఇల్లు తిరుగుతూ సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరుతూ మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించారు.

– మండలంలోని వీవీకండ్రిగలో 70 సంవత్సరాల నుంచి స్మశానవాటికలకు దారిలేకుండా ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు వెంటనే రోడ్డు వేయించారు. వీవీకండ్రిగ అరుంధతివాడ నుంచి స్మశానవాటికకు రూ.4 లక్షలతో రోడ్డు , అలాగే రూ.8 లక్షలతో కాపుపల్లె నుంచి స్మశానవాటికకు నిర్మించిన రోడ్డును ఆయన ప్రారంభించారు.

– కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, మార్కెట్ కమిటీచైర్మన్ సుబ్బారామరాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, కొరెడ్డి సిద్దయ్య, శ్రీరామ్ వినోద్, సిహెచ్.రమేష్, మండల నాగేంద్ర, వెంకటరెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, దమ్ము రఘు, ఏడుక అంజి, శంకర, శ్రీరామ్ నరేంద్ర, ఇనమాల మహేష్, జనార్దన్‌రాజు, బండారు మల్లి, వైఎస్ కరీముల్లా, మనోహర్ యాదవ్, సుబ్రమణ్యం, రౌఫ్, రామక్రిష్ణ, సుబ్రమణ్యంరాజు,తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట రూరల్: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను శుక్రవారం మండల పరిధిలోని పెద్దకారంపల్లి పంచాయతీలోని మునక్కాయలపల్లిలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి ప్రారంభించారు. స్థానిక ఎంపీటీసీ ఏ.వరదరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌లను గృహాలకు అంటింప జేశారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌సీ రాజంపేట రూరల్ ఇంచార్జీ వెలగచెర్ల గంగిరెడ్డి, నాయకులు హెచ్ ఉమామహేశ్వరరెడ్డి, దాసరి పెంచలయ్య, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, ఎంపీడీఓ బాలమునిస్వామి, స్థానిక నాయకులు సర్పంచ్ డీ వెంకటరాజు, హెచ్ రఘురామరాజు, డాక్టర్ శివకుమార్‌రాజు, మునివర్మ, రామలింగరాజు, హరీష్, రామసుబ్రమణ్యంరాజు, వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లె మండలంలోని బూత్ కమిటీ కన్వీనర్లకు శుక్రవారం స్థానిక ఎంపీపీ, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని బూత్ కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రతి ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు.

– ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గయ్య, రామచంద్రబుూ, కొండా ప్రసాద్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్‌లు రాజారెడ్డి, సంజీవరెడ్డి, రాజబాబు, నాయకులు సుబ్బరాయుడు, రవి ఆచారి, ధర్మారెడ్డి, శంకర్ రెడ్డి, ఆలీబాష, చంద్రసేనరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జగన్, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

సంబేపల్లె : మండల పరిధిలోని దేవపట్ల పంచాయతీలో శుక్రవారం మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి , మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకట రమణారెడ్డితో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకుడు అమరనాథ్‌రెడ్డి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: రాష్ట్ర ప్రభుత్వం జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా 14 రోజుల ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రాచపల్లి, చెంచుగారిపల్లిలో మొదటి రోజు కార్యక్రమాన్ని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు కృషి చేయాలని కోరారు.

రామలయ వార్షికోత్సవాల్లో ఎమ్మెల్యే మేడా...

మండల పరిధిలోని రాచపల్లి గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం వార్షిక మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

– కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గెడ్డం జనార్థన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల శ్రీ నివాసులరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ దుస్సూతల రఘురాంరెడ్డి, రాచపల్లి సర్పంచ్ బాదుల్లాబీ, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్ రాజు, గురుమోహన్ రాజు, చంద్రశేఖర్, మాచుపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని యల్లాయపల్లి సర్పంచ్ జరుగునా రాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని యల్లాయపల్లి సచివాలయ పరిధిలో ఎస్టీకాలనీలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పోలి పాపిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ అమరేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు సుబ్బరాయుడు, అశోక్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు: జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ గాలివీడు మండల అధ్యక్షులు, ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాలివీడులో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఎస్‌కే ఖాదర్ మొహిద్దీన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి జల్లా సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రజా మద్దతు పుస్తకం ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరించడంతో పాటు 82960 82960కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు.

– ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చిన్నపరెడ్డి, గడ్డం చంద్రప్రకాశ్ రెడ్డి, శ్రీనివాసులు, అమానుల్లా, సర్పంచ్‌లు కామసాని చెన్నకేశవరెడ్డి, ఉమా ప్రభాకర్, రామాంజుల్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు హరినాథరెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ నల్లా బత్తుని రమణారెడ్డి, వైఎస్సార్ సిపి నాయకులు జల్లా ధనుంజయ రెడ్డి, నాగశేఖర్ నాయుడు, హరి తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట: జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని శుక్రవారం నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి జగనన్న చేసిన మేలును ప్రజలకు వివరించారు. మండల పరిధిలోని పుల్లంపేట, అనంతంపల్లి గ్రామాలలో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా పర్యటించారు.

– కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ హరినాథ్ రెడ్డి, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, కుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మూగా వెంకటరెడ్డి, సిద్దు, ఆలం చెంగయ్య, రామనాథం, మండల కన్వీనర్ ముస్తాక్, ఎం శంకర్ రెడ్డి, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెం : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీలలో స్టిక్కర్లను శుక్రవారం ఆయా గ్రామాల వైఎస్ఆర్‌సీపీ నాయకులు ముమ్మరంగా అతికిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డిల కృషితో మండలం అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పుల్లంపేటలో స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న కొల్లం గంగిరెడ్డి, నాయకులు



గాలివీడులో స్టిక్కర్లు అందజేస్తున్న ఎంపీపీ జల్లా సుదర్శన్‌రెడ్డి



సంబేపల్లెలో స్టిక్కర్లు అందజేస్తున్న మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లెలో స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



నందలూరులో పథకాలు వివరిస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి

సిద్దవటం: మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను మూలపల్లె గ్రామంలో శుక్రవారం గృహ సారథులకు పంపిణీ చేసినట్లు గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ చింతకుంట రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డితో కలిసి కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గృహ సారథులు మామిడి సుబ్బరాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నందలూరు(రాజంపేట): జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తోందని మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందలూరు మండలంలోని పాటూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు.

– ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గడికోట ఉషా సుబ్బారెడ్డి , మండల సచివాలయాల కన్వీనరు కలీం, జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ అమీర్, పాటూరు సర్పంచి స్వరూప మోహన్‌రెడ్డి, జెసిఎస్ సచివాలయాల కన్వీనర్లు శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, బూసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు ఖాదర్‌బాష, శంకర్‌రాజు, శంకరన్న, యల్లరాచపల్లెసుబ్బారెడ్డి, పెద్దూరుకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లె రామాలయం అభివృద్ధికి కృషి

నాగిరెడ్డిపల్లె అర్బన్ శివార్లలోని రామాలయం అభివృద్ధికి కృషిచేస్తానని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. రాములుగుడి వద్ద నిర్వహించిన సీతారామ కళ్యాణం కు ఆయన హాజరయ్యారు.

కమనీయం రాములోరి కల్యాణం



రాజంపేట టౌన్ సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



రాజంపేట టౌన్ సీతారాముల కల్యాణం తిలకిస్తున్న భక్తులు

రాజంపేట టౌన్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజైన శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. సీతారాముల ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకంగా తయారు చేసిన వేదికపై కొలువుదీర్చి కల్యాణ క్రతువును ఘనంగా జరిపించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

రాజంపేట రూరల్: నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. మండల పరిధిలోని ఎస్ ఎర్రబల్లిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీ భాస్కర్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆకేపాడు కట్టకిందపల్లిలో గ్రామ ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించిన కల్యాణ వేడుకలలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొని తిలకించారు. మండల పరిధిలోని భువనగిరిపల్లెలో సీతారాముల కల్యాణం వేడుకగా నిర్వహించారు.

పుల్లంపేట: మండలంలోని కోనెయ్యగారిపల్లి పంచాయతీలో నాగాపిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కన్నుల పండుగగా కల్యాణం నిర్వహించారు. పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.

ఓబులవారిపల్లె: మండలంలోని పాపిరెడ్డిపల్లె, నూకనపల్లె, ఓబులవారిపల్లె గ్రామాలలో శ్రీసీతారాముల కల్యాణం, గ్రామోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాపిరెడ్డిపల్లెలో శ్రీసీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మూరీ వెంకట్‌రెడ్డి లలిత, రూపానందరెడ్డి సునీత దంపతులు శ్రీ సీతా రాముల కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. నూకనపల్లెలో గ్రామస్తులు శ్రీసీతారామ కల్యాణం, వసంతోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొమ్మూరు సుబ్బనరసారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు.

పెనగలూరు: మండలంలోని ఎగువ సిద్దవరం గ్రామంలో స్థానిక సర్పంచ్ ప్రేమలతా రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కాకతీయ వెంకటేశ్వరరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ భూషణ్ రెడ్డి, హారిక దంపతులు, చంద్రకుమార్ రెడ్డి, చర్విత దంపతులు పాల్గొన్నారు. దిగువసిద్దవరం, నడిమిసిద్దవరం, ఎగువసిద్దవరం, తిరుమలరాజుపేట నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.



ఓబులవారిపల్లెలో...



పెనగలూరు: ఎగువసిద్దవరంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు

రాజంపేట టౌన్: త్యాగానికి ప్రతీక అయిన గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని చర్చిల్లో ఆయా సంఘ కాపర్లు కల్వగిరిపై ఏసుప్రభువు బలిదానం చేసిన ఘట్టాన్ని క్రైస్తవులకు, విశ్వాసులకు తెలిపారు. పాపుల కోసమే ఏసుప్రభువు ప్రాణ త్యాగం చేశారని, లోకానికి కాంతినివ్వడానికి మూడవ రోజు ఏసు పునరుత్థానం చెందాడని వివరించారు. యవ్వనస్తులు క్రీస్తును స్తుతిస్తూ గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ వేడుకల విశిష్టతలను తెలియచేస్తూ పాటలు పాడారు.

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆకేపాటి, పోలా

గుడ్‌ఫ్రైడేని పురస్కరించుకొని రాజంపేట మండలం తుమ్మల అగ్రహారంలోని బేతేలు చర్చిలో ఆ చర్చి పాస్టర్ మార్టిన్ లూథరన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండు గోపి, వైఎస్సార్ సీపీ నాయకులు తంబెళ్ళ నరసింహారెడ్డి, దాసరి పెంచలయ్య, ఎస్.జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి, మిస్సావచర్చి, లూథరన్ చర్చి, చింతకుంటపల్లి మద్దిరేవుల చర్చి, దప్పేపల్లి చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన్ చర్చి ఫాదర్ రాజశేఖర్ ఆయా చర్చిలలో ఫాదర్లు ప్రార్థనలు నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చిలో రెవరెండ్ ఫాదర్ విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభు జీవిత చరిత్ర, ఆయన ప్రజలకోసం శిలువమోసిన త్యాగం గురించి వివరించారు. రెవరెండ్ ఫాదర్ విజయమోహన్ రెడ్డి శిలువ మోసి శిలువ మార్గాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రార్థనలు చేసి ఉపవాసం ఉన్న భక్తులకు మజ్జిగ, అన్నదానం నిర్వహించారు.

సిద్దవటం: మండలంలోని క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సిద్దవటం దిగువపేటలోని గ్రేస్ ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేపట్టారు. అనంతరం వచ్చిన భక్తులకు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



రాజంపేట టౌన్‌లో..



లక్కిరెడ్డిపల్లెలో..